# రసికత

తెలుగు ఎమ్.ఎ. పాసయి, ఎమ్.ఫిల్ చేసి పి.హెచ్.డి. చేద్దామనుకుంటున్న సమయంలో విజయకు వివాహం నిశ్చయమైంది. పొడుగ్గా, మంచిరంగుతో, తుమ్మెద రెక్కల్లాంటి మీసాంతో, నొక్కుల జుట్టుతో ఉన్న పెళ్ళికొడుకు విజయకెంతో నచ్చాడు. మంచి ఉద్యోగం, వెనక ఉన్న ఆస్తీ ఆమె తల్లిదండ్రులకీ నచ్చాయి. విజయ చదువూ, అందం, ఆమె తండ్రి ఇచ్చే కట్నం మగపెళ్ళి వారికీ నచ్చాయి. పెళ్ళి నిశ్చయమయి ముహూర్తాలు కూడా పెట్టుకోడం పూర్తయింది.

ఆదివారం ప్రొద్దుట విజయ తండ్రి శుభలేఖల మీద అడ్రసులు రాస్తున్నాడు. తల్లి ముఖ్యమైన వాళ్ళనెవరినీ మర్చిపోకుండా పేర్లు జ్ఞాపకం చేసుకుంటోంది. ఆ సమయంలో వచ్చాడు రాజశేఖరం, వారి కుటుంబ మిత్రుడు.

"రావోయ్ , ఇప్పుడే నీ పేరన శుభలేఖ పోస్టు చెయ్యాలనుకుంటున్నాను. వచ్చావు చేతికే అందివ్వచ్చు" పొరుగూర్లో ఉన్న మిత్రుణ్ణి చాలా కాలానికి చూసిన ఆనందంతో అన్నాడు విజయ తండ్రి.

ఆమె తల్లి మంచినీళ్ళూ, కాఫీ తెచ్చి ఇచ్చింది. సేదతీరాక శుభలేఖ తీసి చదివాడు రాజశేఖరం. అతని భృకుటి ముడిపడింది. కళ్ళు ఎక్కడో ఆలోచనల్లో ఉన్నట్లు అనిపించాయి. విజయ తండ్రి అయోమయంగా చూశాడతన్ని. చెప్పాలా వద్దా అన్న సందేహం రాజశేఖరం మొహంలో స్పష్టంగా కన్పించింది.

"జనార్దనమూర్తి సొంత ఊరు తణుకు కదూ!"

"అవును నీకెలా తెల్సు?"

"అతను నాకు తెల్సు. అయినా ఏదీ అతని ఫోటో ఉంటే చూపించు."

ఫోటో చూసి చెప్పాడు "వెయ్యి అబద్ధాలాడైనా ఒక పెళ్ళి చెయ్యమంటారు, కానీ నేను ఒక్క నిజం చెప్పి ఈ పెళ్ళి ఆపాలనుకుంటున్నాను. విజయ నా సొంత కూతుర్లాంటిది. ఈ జనార్దనమూర్తికి కంపెనీ ఆడవాళ్ళతో తిరిగే అలవాటుంది. రెయిడింగ్‌లో పట్టుబడేటంత పనయింది కూడా. ఇంతవరకూ వచ్చిందనుకోకుండా ఈ సంబంధం వదిలేసుకోండి. విజయకేమిటి రాజాలాంటిది ఇంకో సంబంధం దొరుకుతుంది. ఉమనైజర్ అని తెలిసీ పిల్ల గొంతు కోయ్యద్దు."

రాజశేఖరం వెళ్ళిపోయాక విజయతో సంగతి చెప్పాడు తండ్రి.

"అమ్మాయి, అలాంటివాడని తెలిశాక సంబంధం వదులుకోడమే మంచిది. మగపెళ్ళి వారికి రాసేస్తాను."

"ఈ సంగతి పెళ్ళయ్యాక తెలిస్తే ఏంచేస్తారు నాన్నా. వాగ్దత్తనైననాడే మా పెళ్ళి అయిపోయింది. ఆయన స్థానంలో ఇంకోళ్ళని ఊహించలేను."

ఖంగుతిన్నారు విజయ తల్లిదండ్రులు. ఇదేదో సినిమా డైలాగులా ఉందే. సెక్సూ, హింసా సినిమాల్లో ఎక్కువై యువతరం నాశనమవుతోందంటున్నారు. ఇలాంటి సెంటిమెంట్ల మాట ఏమిటి?

"పెళ్ళయ్యాక తెలిస్తే ఏం చేస్తామో ఎందుకు? ఇప్పుడు తెలిసింది కదా! నీ సుఖం మాకు ముఖ్యం. ఇంతకన్నా మంచి సంబంధమే తెస్తాం" తల్లి అనునయంగా చెప్పింది తల్లిదండ్రులెంతో ప్రయత్నించారు ఆమెను ఒప్పించడానికి.

విజయ మనస్సు మార్చుకోలేదు. స్నేహితురాళ్ళ చేత చెప్పిస్తే మంచిదేమో. వయస్సు ఒకటైతే మనస్సులు దగ్గరవుతాయి. తమ మధ్య జనరేషన్ గాప్ ఉండవచ్చనుకున్నారు తల్లిదండ్రులు.

* * *

సాయంత్రం విజయా, ఫ్రెండ్సూ కలిసి పార్కుకెళ్ళారు. మామూలు సంభాషణ కొంత




నడిచాక స్నేహితులు విజయతో అసలు సంగతి మాట్లాడారు.

"మీ నాన్నగారు చెప్పారే విజయా. అలాంటి ఉమనైజర్ ఎందుకే. నీకేమిటి ఖర్మ. వీడు కాకపోతే వీడి బాబులాంటి వాణ్ణి తెచ్చుకోవచ్చు."

విజయ కలల్లో తేలిపోతున్నట్లుగా నవ్వింది.

"పెళ్ళి చూపులనాడు మీరంతా ఉండి ఒ.కె.

— పాలంకి. ఎస్



వేసిన సంబంధమేగా.''

''అవునను కో అయినా తిరుగుబోతని తెలి శాక.''

''అదిగో ఆ తిరుగుబోతు అన్నమాట బాగా లేదు. మంచి రసికుడు అనండి. నాకు ముందే అతను నచ్చాడు. ఈ సంగతి తెలిశాక మరింత నచ్చాడు. పెద్ద వాళ్ళతో చెప్పలేదు. ప్రాణసఖులు మీతో చెప్తున్నా, ముందు నుంచీ మంచి అనుభవం ఉన్నవాడితో జీవితం ఎంత బావుంటుందో. అతను నన్ను ఎక్కించబోయే ఆనందశిఖరాలు ఊహించుకుంటేనే హాయిగా ఉంది. ఏమీరాని దద్దమ్మని చేసుకుంటే ఏముంది మంచం మీద మొహాలు చూసుకుంటూ కూహోవాలి.'' పదహారువేల భార్యలని శ్రీకృష్ణుడు ఎంత సుఖపెట్టాడు.

ఫ్రెండ్స్‌కి ఏంచెప్పాలో తెలియదు. ఆ విషయంలో తప్పొప్పులు చెప్పే అనుభవం వాళ్లకీ లేదు.

ముందు అనుకున్న ముహూర్తానికే విజయ పెళ్ళి ఆమె కోరుకున్న జనార్దన మూర్తితో అయిపోయింది.

★ ★ ★

ఆ రాత్రి విజయకూ, జనార్దనమూర్తికీ శోభనం. గదిని అందంగా అలంకరించారు ఆమె స్నేహితురాళ్ళు. ఫ్రెండ్సుతో రహస్యంగా చెప్పి పందిరి మంచం వేయించుకుంది విజయ. ప్రాచీన తెలుగు సాహిత్యం చదవడం వల్ల ఆమెకు ఇప్పటి డెకొలావ్ మంచాల కన్నా పందిరి మంచం ఇష్టం. పందిరిమంచం పై తెల్లటి దుప్పటి, పందిరి నుంచి మల్లెల మాలలు వేలాడుతున్నాయి. దుప్పటి విండా మల్లెపూలు చల్లారు. ఎవరూ చూడకుండా రాత్రి పన్నెండు గంటలకు ఆన్ అయ్యేలా టేప్ రికార్డరు సెట్ వేసి అందులో తనకి నచ్చిన కాసెట్ పెట్టింది విజయ.

ప్రబంధాలు చదివిన విజయ తొలిరేయి గురించీ, ముగ్ధ అయిన తనతో రసికుడైన భర్త జరిపే శృంగారం గురించీ ఎంతో ఊహించుకుంది. తాను నెమ్మదిగా, భయపడుతూ చేత్తో పాలగ్లాసుతో గదిలో ప్రవేశిస్తుంది. బయట అమ్మలక్కలు గొళ్ళెం పెట్టేస్తారు. భయపడుతున్న తన దగ్గరకు భర్త మెల్లిగా వస్తాడు. తన మట్టూ చెయ్యివేసి తనను మంచం దగ్గరకు తీసికెడతాడు. ఆ మట్టూ చెయ్యి వేసి నడిపించడంలో తన రొమ్ముని మెల్లిగా నొక్కుతాడు. తను కోపంగా, సిగ్గుగా చూసి అంతలో అతని మొహంలో విలిపితనాన్ని చూసి తలదించుకుంటుంది.

తనని మెల్లిగా మంచం మీద పడుకోపెడతాడు. దగ్గరకు తనను అతను తీసుకుంటున్నప్పటికి తన తత్తరపాటుకి అతను నవ్వుతాడు. తాను ముడుచుకుని పోతుంది.

## ఈ వారం శృంగార కథ

''ప్లీజ్ ఏమీ వద్దు ఒక్క ముద్దువాలు'' అంటూ ముద్దుపెట్టు కుంటాడు. తను ఆ విరుకాటుకు ఆనందమూ, నొప్పీ ఏకం కాగా కళ్ళు మూసుకుంటుంది. ఆ సమయంలో తనకు తెలియకుండా చీర లాగి వేస్తాడు. తిరిగి చీరను తీసుకుందామని లేవబోయే సమయంలో తనను దగ్గరగా లాక్కొని మెల్లిగా బుజ్జగిస్తూ జాకెట్టూ, బ్రా, పరికిణీ విప్పివేస్తాడు. తన అందాల మీద చెయ్యివేసి మెల్లిగా నిమురుతూ, తనలో సిగ్గునీ, భయాన్నీ పోగొడుతూ అతను చేసే విలిపి పనుల గురించి ఆమె ఎంతగానో కలలు కన్నది.

మెల్లిగా, మెల్లమెల్లగా తనను ఆనందార్ణవంలో ముంచివేస్తాడు. అర్ధరాత్రి సమయానికి తనలో కోరిక సిగ్గునీ, భయాన్నీ పూర్తిగా జయిస్తుంది. అప్పుడు శివలింగానికి మోదుగుపూలతో పూజ చేసినట్లు తన ఉప్పొంగిన స్తనాలకు గోటి గుర్తులతో పూజ చేస్తాడతను. తను సెట్ చేసిన టేప్ రికార్డరు ఆ సమయానికే తనకిష్టమైన పాట వినిపిస్తుంది.

తను అలసి, సొలసి ప్రియుని విశాల వక్షస్థలం పై తలవాల్చి అతని గాఢమైన కౌగిలిలో నిద్రపోతుంది. ఇన్నాళ్ళూ నిద్రలో కలలుకనేది.

## కొత్తోవింత పాతోరోత



ఇటీవల గోవిందా టి. రామారావు చిత్రం యొక్క ముహూర్తంపై మద్రాస్‌కి వెళ్ళాడట. అక్కడ అతనితో పాటు ఫర్హా, కరిష్మాకపూర్ కూడా అక్కడికి వచ్చారట. ఒకపుడు గోవిందా పేరు ఫర్హాతో కలిసి పత్రికలకి ఎక్కిన విషయం అందరికీ తెలిసినదే. ఆ పార్టీలో గోవిందా, ఫర్హా తప్పించుకుంటూ కరిష్మాకపూర్ వెనక తిరిగ సాగాడట.

ఏంతైనా 'కొత్తొక వింత, పాతొక రోత' అనే సామెత ఇక్కడ నిజమన్పిస్తుంది.

ఇప్పుడు నిజమైన కలలు తల్చుకుంటూ పడుకుంటుంది.

★ ★ ★

కోటి కోరికలతో గదిలో అడుగు పెట్టింది విజయ. మంచం మీద భర్త మన్మథుడిలా ఉన్నాడు గుమ్మం దగ్గరే నిలబడిపోయింది.

"రా లోపలకి అక్కడే నిల్చున్నావేం" జనార్ధన మూర్తి గొంతుక గట్టిగా విన్పించింది. విజయ ఆశ్చర్యపోయింది. అదేమిటి తనురాడా? పోనీలే దగ్గరకు వెళ్ళాక లాలిస్తాడేమో.

ఆమె దగ్గరగా వెళ్ళి నిల్చుంది. సిగ్గుతో, భయంతో ఆమె ఒళ్ళు కంపిస్తోంది. అతను ఆమెను తినేశాలా చూస్తున్నాడు. మెల్లిగా చీరకొంగు లాగుతాడేమోనన్నట్లు చూసింది.

"ఏమిటి ఆలస్యం బట్టలిప్పెయ్యి."

ఆమె బేలగా చూసిందతని కేసి.

"టైం వేస్ట్ చెయ్యకు తొందరగా కానియ్యి" ఎక్కడ పోలీసులు వస్తారో, పని పూర్తి చెయ్యాలన్న తొందర ఉంది అతని గొంతులో. బయటకు విన్పించేటంత గట్టిగా ఉంది మాట. ఎవరైనా వింటే బావుండదు. రెండోవైపుకి తిరిగి బట్టలిప్పుకుంది. తన కలలో మొదటి భాగం తప్పుకావచ్చు. ఇంక అంతా బావుంటుంది. ఆమెలో ఆశాదీపం వెలుగుతూనే ఉంది.

"వచ్చి పడుకో. ఈ రాత్రి ఒక్క క్షణం కూడా వేస్టు చెయ్యకూడదు."

ఆమె మెల్లిగా మంచం మీద పడుకుంది. ఎత్తుగా, గుండ్రంగా, తెల్లగా ఉన్న ఆమె వక్షోజాలనీ, చిన్న గులాబీ మొగ్గల్లా ఉన్న స్తనాగ్రాలనీ చూసి అతను ఈలవేశాడు. తన అందం మీద గర్వంతో, అతని చూపులకి సిగ్గుతో, అతను చెయ్యబోయే విలిపి చేష్టలపై కోరికతో ఆమె కళ్ళు మూసుకుంది. రొమ్ములని చేతితో కప్పుకుంది.

ఒక్కసారి ఉలిక్కిపడిందామె. ఏదో మీద బరువు పడ్డట్టయింది. ఆమె రెండు చేతులూ పక్కకి తోసేశాడు. ఒక రొమ్ముని గోళ్ళతో గట్టిగా. గుచ్చుతూ, రెండో రొమ్ముని గట్టిగా రక్తం వచ్చేలా కొరికాడు.

ఆమె బాధా పూరితమైన మూలుగు అతనికి ఆనందంతో వేసిన కిలకిలారాగంలా అన్పించింది.

అరగంటపైగా ఆమె శరీరాన్ని ఇష్టం వచ్చినట్లు నలిపేశాడు. ఆమె కళ్ళల్లో బాధ అతనికి కోపంలా అన్పించింది.

"ఓ నేను డ్రెస్ విప్పనే లేదని కోపమా" బట్టలు విప్పేశాడు. మొదటిసారిగా నగ్నంగా పురుషుణ్ణీ, మగతనాన్నీ చూసిన ఆమె భయంతో కళ్ళు గట్టిగా మూసుకుంది. ఆమె కాళ్ళు రెండువైపులా లాగేక... ఆమె బాధతో గట్టిగా అరిచింది. తన పౌరుషత్వానికి జయగీతిక పాడినట్లు నవ్వాడతను.

అయిదు నిముషాల తర్వాత పర్సు మీదకి వెడుతున్న అతని చేతిని ఆమె గట్టిగా పట్టుకుంది. "ఓ ఈ ఆనందమంతా ఫ్రీ కదా" అన్న ఊహ అతన్ని మరింత హుషారుగా చేసింది.

"బోర్లా పడుకో ఇటు మరీ బావుంటుంది" అంటూ విజయని తోసి, అతను మరీ విజృంభించాడు.

రాత్రి పన్నెండు కొట్టింది. అతను హాయిగా నిద్రపోయాడు.

★ ★ ★

విజయ సెట్ వేసిన టేప్ రికార్డరులో పాట వస్తోంది.

"పలుకు తేనెల తల్లి పవళించేను
కలికి తనమున విభుని కలసినది కాన"

అన్నమయ్య కీర్తన సురతాంతములో అలిసి నిద్రిస్తున్న అలివేలుమంగ వర్ణన. తానూ అలాగే ఉంటానని, ఆ పాట వింటూ తాము ఇద్దరూ మైమరచి పోవాలనీ ఎంత అనుకుంది.

స్త్రీలతో పొందుఅనుభవమున్నవాడు స్త్రీని మరింత తృప్తి పరచగలడనుకుంది. డబ్బుకోసం ఒళ్ళు అమ్ముకునే బజారు స్త్రీలతో మోటు సరసాలు అలవాటయిన వాడు ఇంకోలా ఉంటాడు అన్న ఊహ రాలేదు.

తన అనుభవం ఎవరికైనా కనువిప్పు కావాలి.

విజయ కళ్ళు వర్షిస్తూనే ఉన్నాయి. ●

